కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

ఆదివారం 05, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# దేశంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం స్థానం దే...



- నాటి "రావి" చరిత్రను రఘురాం రెడ్డి తిరగరాస్తారు
- ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం
- అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్ అయితే.. ఈ పోరు మనకు ఫైనల్
- కొత్తగూడెం జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సింగరేణి కాపాడుకుంటాం: ఉప ముఖ్యమంత్రి బట్టి
- ప్రజల ఓట్లే గీటురాయి: మంత్రి తుమ్మల
- బీఆర్ఎస్, బీజేపీది తెరవెనుక డ్రామా: మంత్రి పొంగులేటి



కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్

ఈ లోకసభ ఎన్నికల్లో యావత్ దేశంలోనే కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి గ్రామ రామ సహాయం రఘు రాంరెడ్డి సాధిస్తారని ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో నిర్వహించిన జనజాతర సభకు ఆయన ముఖ్యమంత్రిగా హాజరై ప్రసంగించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి ఖమ్మం స్థానంలో రఘురాంరెడ్డిని నిలిపారని అన్నారు. గతంలో తొలిసారి ఎంపీగా పోటీ చేసిన రావి నారాయణరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజార్టీ మిగతా 2లో..



# నేను మీవాడిని...

- మీ ఓటుతో ఆదరించండి..
- ఎంపీ ఎన్నికల్లో గెలిపించండి..
- టీడీపీ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ
- స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చానని నామ వ్యాఖ్య
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీకి లేఖ రాశా
- తెలుగుదేశం పార్టీతో నాకు ఉన్న అనుబంధం ఎవరు వేరు చేయలేనిది
- ఖమ్మంలో జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఎన్టీఆర్ కు నివాళు అర్పించిన బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

3 లో




# వచ్చే 30 ఏళ్లు దేశ భవితను తేల్చే ఎన్నికలివి...

- రాకా సుధాకర్, తాండ్ర వినోద్ రావు
- విద్యావంతుల సమావేశానికి భారీ స్పందన

4 లో

# దేశంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం స్థానం దే..

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చిందని, ఇప్పుడు ఖమ్మం స్థానం జాతీయస్థాయిలో అత్యధికంగా మూడు లక్షల మెజారిటీ సాధించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలోనూ.. తరలివచ్చిన వామపక్ష శ్రేణులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం కు గొప్ప చరిత ఉందని, చైతన్యవంతమైనదని, రైతుల హక్కుల మీద ఘనమైన పోరాటాలు చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు మనం సెమీఫైనల్ గా భావించి సక్సెస్ అయ్యామని, ఇక ఫైనల్ పోరు అయిన ఈ లోకసభ ఎన్నికల్లో ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. గుజరాత్ జట్టుకు నరేంద్రమోదీ కెప్టెన్ అయితే తెలంగాణా టీం కు రాహుల్ గాంధీ కెప్టెన్ కాబట్టి ఫైనల్






దుమ్మురేపి కప్పు గెలవాలి అన్నారు. అంతటా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలపైనే ఉందని, మీ రక్తాన్ని చెమటగా మార్చి ముమ్మర ప్రచారం చేయాలని కోరారు. రఘురాం రెడ్డి పక్షాన అండగా ఉ%శీ%టున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే మీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అనిపిస్తోంది అని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమం మొదలైందే కొత్తగూడెం నుంచి అంటూ గుర్తు చేశారు. గత ఎన్నికలను పరిశీలిస్తే.. బీఆర్ఎస్ కపట నాటకాలను ఇక్కడి ప్రజలు నమ్మలేదని తెలిపారు.

**నామా గెలిస్తే మంత్రి ఎలా అవుతాడు కేసీఆర్..?**

బీఆర్ఎస్ నుంచి నామా గెలిస్తే కేంద్ర సంకీర్ణం లో మంత్రి అవుతాడు అని చెప్పిన కేసీఆర్.. బీజేపీ పంచనే ఉన్నావని ఒప్పుకున్నావు కదా అని ప్రశ్నించారు. బోర్లా పడి బొక్కలు విరిగిన కేసీఆర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మొత్తనికే పక్కకు నెట్టాలన్నారు.

**ఆ రోజుల్లోనే వైఎస్సార్ చెప్పారు..**

"ఈ రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అయినా.. ఖమ్మం జిల్లాకు మాత్రం ఇక్కడ ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ముఖ్యమంత్రులు.."అని ఆ రోజుల్లోనే దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి గారు చెప్పేవారని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ శ్రేణులంటే గౌరవం అని అన్నారు. అంత చైతన్యవంతమైన జిల్లా కాబట్టే .. కాలుకుత విషం దాచుకున్న కల్వకు ంట్ల చంద్రశేఖర్ రావు ను ఇప్పటికే ప్రజలు 100 అడుగుల లోతులో పాతి పెట్టారని తెలిపారు. ఎవరితో పెట్టుకున్నా.. ఖమ్మం జిల్లా ప్రజలతో మాత్రం పెట్టుకోకు కేసీఆర్ అంటూ హెచ్చరించారు.

**మోసకారి బీజేపీని నమ్మొద్దు..**

ఆనాడు..తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు.. తల్లిని చంపి బిడ్డను బతికించా రు.. అని బీజేపీ కూసిందని, ఇప్పుడు తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. కొత్త ఫ్యాక్టరీ లు, రైల్వే కోచ్ లు రాష్ట్రం అడిగితే..కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు.

**భద్రాద్రి రాముడి సాక్షిగా చెబుతున్నా.. అన్నీ అమలు చేస్తాం**

రైతు భరోసా పథకం ద్వారా 7.5 లక్షల మంది రైతులకు లబ్ది కలిగింది. మిగతా నాలు గు లక్షల రైతులకు త్వరలోనే రైతు భరోసా ఇస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపా యలు అప్పులు చేసినా వాటి వడ్డీలు కట్టుకుం టూ.. అందరికీ పథకాలు వర్తింపజేస్తూ, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. ఆగస్టు తొమ్మిది లోపు రైతుల రుణమాఫీ అమలు చేసి తీరతామన్నారు. అప్పుడు ముక్కు నేలకు రాస్తావా..? కేసీఆర్ అని సవాల్ విసిరారు. భద్రాచలం రాముడి సాక్షిగా .. అన్నీ అమలు చేసి చూపుతామని అభయమిచ్చారు.

**సింగరేణిని కాపాడుకుంటాం..: ఉప ముఖ్యమంత్రి భట్టి**

కేసీఆర్ పాలనలో సింగరేణి నిర్వీర్యం చేశారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థను కాపాడుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా.. సింగరేణి కార్మికుల కోసం రూ. కోటి బీమా పాలసీ తీసుకొచ్చామని ప్రకటించారు. మూసివేసిన థర్మల్ పవర్ స్టేషన్ ని తిరిగి వాడకం లోకి తీసుకొచ్చి, మళ్ళీ వెలుగులు నింపుతామన్నారు. ఎక్కడా కరెంటు కోత లేకుండా సరఫరా చేస్తున్నామని, విపక్షాలు తప్పుడు ప్రచారం ఆపాలని అన్నారు. కేంద్రం లో బీ జేపీ వస్తే రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని, వాటి రక్షణకు అంతటా కాంగ్రెస్‌ను గెలిపించా లని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి..ఆర్థిక క్రమ శిక్షణ కనిపిస్తోందన్నారు. ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో మన జిల్లా పాత్ర ఉండాలని కోరారు.

**ప్రజల ఓట్లే గీటురాయి..: మంత్రి తుమ్మల**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..రాష్ట్ర పాలన ఎంత బాగుందో చెప్పడానికి పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని, ప్రజల ఓట్లే గీటు రాయి అని తెలిపారు.ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీ లు మనం తెచ్చుకోవాలి అంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. పంట నష్ట పరిహారం కూడా కొద్ది రోజుల్లోనే ఇస్తామన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీవి తెర వెనుక డ్రామా..**

బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోం దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఖమ్మంలో నామాను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతాడని కేసీఆర్ చెప్పిన మాటను బట్టి.. వారి తెరవెనుక డ్రామా బయట పడిందన్నారు. అప్పుడు సంక్షేమం మరిచి, ఇప్పుడు కర్ర పట్టుకుని జిల్లాకు వచ్చి అబద్ధాలు ఆడుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబమైన ఇందిరా గాంధీ మనుమడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. ఖమ్మం లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి..భారీ మెజారిటీ అందించాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలపై అధికారులు వేధింపులు మానుకోవాలి

- ఉపాధి హామీ చట్టంలో ఉన్నది ఉన్నట్లు అమలు చేయాలి..
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం,డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మధిర మండలం దెందుకూరు గ్రామ ఉపాధి హామీ కూలీల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు పల్లెకంటి వెల్లన్,మద్దాల ప్రభాకర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు పనిచేయాలని అధికారులు ఒత్తిడి చేసి వేధిస్తున్నారని నిన్న ఈరోజు ఉపాధి కూలీలు ఎండ తీవ్రతను తట్టుకోలేక, నిడలేక,తాగటానికి నీరు లేక వడదెబ్బ తాకి గుగ్గిల కామేశ్వరి,పరిమి జ్యోతి,నర్సింగ్ పేరమ్మ, కందుల పద్మ సొమ్మసిల్లి పడిపోయారని మధిర కెవిఆర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని వైద్యం కోసం ఖర్చయి న ఖర్చు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. నడి ఎండలో పపనిచేసే ప్రదేశాలలో కూలీలకు సరైన సదుపాయా లు కల్పించడం లేదని పని ప్రదేశాలలో వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు, తల్లులకు దివ్యాంగులకు, ఇతర కూలీలకు, దివ్యాంగులకు నీడ కోసం టెంట్లు సౌకర్యం కల్పించాల్సి ఉన్న కల్పించట్లేదని, దూర ప్రాంతాలకు పనిచేయడానికి వెళ్లే ఆటో సౌకర్యం కల్పించాల్సి ఉన్న ఉపాధి కూలీలే ఛార్జీలు పెట్టుకొని లేదా నడిసి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కూలి గిట్టుబాటు కావడం లేదని, నీడ,త్రాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ సౌకర్యం లేక ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తాకి అనారోగ్యం పాలవుతున్నారని ఇది పూర్తిగా ప్రభుత్వ%శీ%, ఉన్నతాధికారుల వైఫల్యమని విమర్శించారు. మేటిలు లేకపోవడం వల్ల హాజరు నమోదు, ఫోటోలు తీసే సమయంలో గందగోళ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చేసిన పని స్లిప్పులు ఇవ్వాలని చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లించాలన్నారు. కనీస కూలి 400 రూపాయలు ఇవ్వాలన్నారు.ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగా ణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మధిర మండల అభివృద్ధి (ఎంపిడివో )కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు పల్లెకంటి వెల్లన్ అల్లూరి నాగేశ్వరరావు,నరసింహారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోస్టర్ ఆవిష్కరణ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిరలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు, విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసే పోస్టర్ మధిర సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎమ్ అనురాధ ఆవిష్కరించారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా విద్యుత్ శాఖ సిబ్బంది మరియు విద్యుత్ వినియోగదారులు కనీస ప్రమాద నివారణ జాగ్రత్తలు తప్పక పాటించవలసి ఒదిగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మాముునూరు సెక్షన్ల ఏఈలు అనిల్ కుమార్, నాగేశ్వరరావు, అనూష, శ్రీనివాసరావులతోపాటు సబ్ ఇంజనీర్లు లావణ్య, ప్రవీణ్, చీనా, మరియు సబ్ డివిజన్ శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.

## అందర్నీ పలకరిస్తూ...

**భర్తకు ఓటు అభ్యర్థిస్తూ...**

**తాండ్ర వినీల రావు ప్రచారం**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు గారి విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణి తాండ్ర వినీల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఖమ్మం 57 వ డివిజన్లో మోడీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ కి ఓట్లు అర్థించారు. జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం అభివృద్ధి కోసం కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజనోత్ భద్రం, డివిజన్ నాయకులు జ్యోతుల యుగేందర్ నాయుడు, కసుమర్ల పూడి ఉపేందర్, పద్మ, విజయ రెడ్డి, జ్వాలా నరసింహారావు, వేల్పుల సుధాకర్, వీరు గౌడ్, సుబ్బారావు,పుల్లయ్య, మహేందర్ సింగ్, విజయ్, సాయికుమార్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను మీవాడిని...

**ఖమ్మం బ్యూరో, మే04, కెరటం న్యూస్**

స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చానని బి.ఆర్.యస్ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు శనివారం నాడు ఉదయం ఖమ్మం లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయానికి వెళ్లిన ఆయన అక్కడ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డా. వాసిరెడ్డి రామనాథం తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు అనంతరం అక్కడ టీడీపీ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తను ఎంపీ గా ఉండి పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం కృషి చేసి పట్టుబట్టి పార్లమెంట్ హాల్ లో అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టించడం జరిగిందని అందుకు చాలా గర్వంగా, అదృష్టంగా బావిస్తున్న అన్నారు అలానే ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీ కి లేఖ రాయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీతో తనకు ఉన్న అనుబంధాన్ని ఎవరు వేరు చేయలేరని పేర్కొన్నారు. ఆనాటి మహారాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలు దెబ్బతినేలా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యం లో వెళ్లి పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయడం జరిగిందని ఆ సమయం లో అక్కడ పోలీస్ వారు చేసిన



లాఠీ ఛార్జ్ లో చంద్రబాబుకు తగలబోయిన లాఠీ దెబ్బకు అడ్డు వెళ్లి ఆ లాఠీ దెబ్బ తిన్న చరిత్ర తెలుగుదేశం పార్టీలో తనది అన్నారు. రాజకీయాలకు అతీతంగా టీడీపీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగానే ఉన్నానని



భవిష్యత్ లో కూడా అలానే ఉంటానని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనాడు చేపట్టిన సైకిల్ యాత్రను, బాబు పాదయాత్ర సందర్భంగా పైలాన్ ఏర్పాటు సహా పలు విషయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. జిల్లాలో ఎన్నో చోట్ల ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు సహా పార్టీ కార్యాలయాల నిర్మాణం లో తనక్ పాత్ర ఉందని తెలిపారు ప్రస్తుతం ఉన్న రాజకీయాలను గమనించి టీడీపీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొండబాల కరుణాకర్, తాళ్లూరి అప్పారావు, సానెబోయిన శ్రీను, పాలడుగు కృష్ణప్రసాద్, నల్లమల రంజిత్, మందటి నరేష్, వకుంతల వంశీ, మందపల్లి కోటి, కూచిపూడి జై, రజని, స్వప్న, నల్లమల శ్రీను, దామా శ్రీను సహా పలువురు యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరు వేటగాళ్లను అదుపులో తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

- **వేటగాళ్లు ఉపయోగించిన తుపాకీ రెండు వాహనాలు సీజ్.**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం జిల్లా మధిర రేంజ్‌లోని ఎర్రుపాలెం మండలం భీమవరం రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నంబర్ 64లోని అయ్యవారిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి వేటగాళ్లు తుపాకీ, బుల్లెట్లతో వేటకు ప్రయత్నించిన ఇద్దరు వేటగాళ్లను అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదుపులో తీసుకున్నట్లు డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం, సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మధిర లో స్థానిక ఫారెస్ట్ ఆఫీసు నందు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారుల బృందం విశ్వసనీయ సమాచారం మేర ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని వేట కోసం అడవి జంతువుల వేటలో ఉన్న వేటగాళ్లను









గుర్తించారు. వేటగాళ్లు తమ గుర్తింపును ఏ వన్ , ఏగా వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం వెనగడప గ్రామానికి చెందిన శ్రీనివాసు అతని తండ్రికి తుపాకీ ఉండటంతో గతంలో వేటకు ఉపయోగించే తుపాకీ ప్రాక్టీస్ చేశాడు. ఎటు గా కొత్తపల్లికి చెందిన ప్రకాష్ రా అతను ఏ వన్, ఏ త్రి స్నేహితుడు. పి.మారేశ్వరరావు, అతను ఆటో డ్రైవర్ కమ్ మీట్ సెల్లర్ మరియు ఏ ఫోర్ పరారీలో ఉన్నాడు. ఏ వన్, ఏ టు, ఏఫోర్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాకు చెందినవారు, ఏ త్రి తెలంగాణ మధిర మండలానికి చెందినవారు గా తెలియజేశారు. వేటగాళ్ల వద్ద రెండు ద్విచక్ర వాహనాలను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని వాహనాలను సీజ్ చేశారు.వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద వారిని అరెస్టు చేసి మధిర క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. సాహసంతో ఆపరేషన్ లో పాల్గొని విజయాన్ని సాధించిన ఎఫ్.ఆర్.ఓ విజయలక్ష్మి, ఎఫ్.ఎస్.ఓ సురేష్, భీమవరం, ఎఫ్ బి ఓలు బి నాగేశ్వరరావు, రమేష్ సురేష్, , శ్రీనివాస్, రాజేందర్, రాంబాబు వారందరికీ రాష్ట్రస్థాయిలో అవార్డుల అందించవలసిందిగా సిఫారస్ చేయనున్నట్లు ఐఎఫ్ఎస్సి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలియజేశారు.

# వచ్చే 30 ఏళ్లు దేశ భవితను తేల్చే ఎన్నికలివి...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఈ పార్లమెంట్ ఎన్నికలు వచ్చే 30 ఏళ్ల భారతదేశ భవితను నిర్ణయిస్తాయని, దేశాన్ని అగ్రగామిగా నిలిపే సమర్థ నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్టు, అనువాదకుడు, వక్త రాకా సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. "ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలు. ఇది భారత్ కు, ఇండియాకు మధ్య జరిగే పోరాటం. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఆలోచించి సమర్థమైన, బలమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలి," అని ఆయన శుక్రవారం రాత్రి జరిగిన ఖమ్మం విద్యావంతుల సమావేశంలో చెప్పారు. 'భారతీయ జనతా పార్టీకి ఎందుకు ఓటు వేయాలి?' అన్న అంశంపై విద్యావంతులు,



మేధావులు, ఆలోచనాపరులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పన్నెండేళ్ల పాటు ఈశాన్య భారతంలో పూర్తిస్థాయి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రచారక్ గా బాధ్యతలు నిర్వహించి, 20 ఏళ్లకు పైగా తెలుగు, ఇంగ్లిష్ పత్రికల్లో పనిచేసిన రాకా సుధాకర్ రావు ప్రసంగం వినడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ ప్రాంతాల నుంచి 600 పైగా హాజరయ్యారు. జన శక్తి ప్రభావం రాజకీయ గతిని మారుస్తుందని, నరేంద్ర మోడీ ని బలోపేతం చేస్తే భారత్ విశ్వగురువుగా, జగజ్జేతగా మారుతుందని అయన అన్నారు. 'చిన్న చిన్న ప్రయత్నాలతో పెద్ద పెద్ద ఫలితాలు వస్తాయి. విద్యావంతులు, మేధావుల వంటి ఆలోచనా పరులు సమాజంలో చైతన్యాన్ని రగిలిచ్చే పవిత్ర కార్యంలో కీలక భూమిక పోషించాలి. ఓట్ (ఓటు వేయడం), సపోర్ట్ (మద్దతు తెలపడం), ప్రమోట్ (ప్రచారం చేయడం) మీద దృష్టి కేంద్రీకరించాలి," అని అయన అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడుతూ, వ్యాక్సిన్ తో ప్రపంచాన్ని ఆదుకుని, వీసాలు ఇవ్వనన్న దేశాలు ఎర్ర తివాచీలు పరిచేలా చేసిన మోడీ నాయకత్వం అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. చరిత్రను మార్చే సామర్థ్యం జన శక్తికి ఉందని, 2024 లో భారత్ గెలుస్తుందా? ఇండియా గెలుస్తుందా? అన్నది ప్రజలు తేల్చాలన్నారు. అయోధ్యలో రామ మందిరం విషయంలో ప్రగతి సాధిస్తున్న ప్రతిసారీ దేశంలో ప్రగతి జరిగిందని, ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోనున్నదని అయన అన్నారు. అయోధ్యలో కరసేవకు రెండు వేల మందిని పంపిన ఖమ్మం జిల్లా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మోడీ ని, అయన ప్రతినిధిగా ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను ఎన్నుకోవాలని చెప్పారు. ఖమ్మంలో సమస్యలకన్నా అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వినోద్ రావు అన్నారు. "గడిచిన పదేళ్లలో ఖమ్మం అనుకున్న అభివృద్ధి చెందలేదు. ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమ గానీ, ఐఐటీ వంటి విద్యా సంస్థ గానీ, వ్యవసాయానికి ఉపకరించే సంస్థలు గానీ లేవు. అక్కడ ఇచ్చేందుకు మోడీ గారు ఉన్నారు. తెచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఒక సారి బీజేపీ కి అవకాశం ఇవ్వండి, అని అయన అన్నారు.

# ప్రపంచంలో అతిపెద్ద అవినీతి పార్టీ బిజెపి

- **బిజెపి ఓటమి దేశానికి రక్ష**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక విలువలని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి చేతి గుర్తు ను గెలిపించాలని భారీ ప్రదర్శన, బోస్ బొమ్మ సెంటర్ లోసభ నిర్వహించడం జరిగింది. త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని 16 వేల కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా పొంది లెక్కలు ప్రకటించకుండా అవినీతికి పాల్పడిన పార్టీ బిజెపి పార్టీ అని విమర్శించారు.




ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ఇంత పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడలేదని పేర్కొన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా ఉన్న దేశ ప్రజల సంపద అయిన ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ రంగ సంస్థల కోట్లాది రూపాయల విలువైన పరిశ్రమలు, భూములను అదానీ, అంబానీ లకు, కార్పొరేట్ కంపెనీలకు అంటగట్టారని విమర్శించారు. మరోపక్క మతోన్మాద చర్యలు రెచ్చగొడుతూ దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే చర్యలు చేపడుతుందని విమర్శించారు. దేశంలో రాజ్యాంగ రక్షణ, దేశ భద్రత కోసం ఈ నెల 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం




రఘురాం రెడ్డి చెయ్యి గుర్తుపట్టిపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, తుశాకుల లింగయ్య, కార్పొరేటర్ ఎర్ర గోపి నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, షేక్ ఇమామ్, షేక్ మస్తాన్, ఎర్రా రంజిత్, కార్మిక సంఘాల నాయకులు హెచ్ బుజ్జి, మేనాల మల్లికార్జున్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మకు రుణపడి ఉంటా..

- **ముఖ్యమంత్రి పాల్గొన్న జనజాతర సభలో కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**



**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** తనకు ఖమ్మం లోక్ సభ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవగా.. వారి సమక్షాన ప్రసంగించారు. కేవలం 150 రోజుల్లో ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారెంటీ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎన్నికల అనంతరం రుణమాఫీ, పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. అప్పటికే ఉన్న వాటిలో కోటి ఉద్యోగాలు పీకారని విమర్శించారు. రాముడి పేరు చెప్పి మత రాజకీయాలు చేస్తోందని చెప్పారు. మతాల చిచ్చు మనకొద్దని, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు రఘురాం రెడ్డి ని పరిచయం చేసిన రేణుకా చౌదరి ముఖ్యమంత్రి పాల్గొన్న జన జాతర సభలో సభాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు అభ్యర్థన మేరకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి .. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని వేదికపై నుంచి ప్రజలందరికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిష్ఠానం ఆదేశం తో వచ్చిన ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వారి ఆస్తులను ఆ రోజుల్లోనే ప్రజలకు, ప్రభుత్వానికి పంచిన గొప్ప వారని గుర్తు చేశారు. రాజ్యసభలో తాను, లోక్ సభలో రఘురాం రెడ్డి, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటే రాష్ట్రానికి వచ్చే నిధులు ఎవ్వరూ ఆపలేరు అని రేణుక చౌదరి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత రామ సహాయం రఘురాం రెడ్డికి వచ్చే మెజారిటీ చూసి గల్లీ సందుల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదరాలి అని, అంత గొప్పగా ఫలితం ఇవ్వాలని కోరారు.

## అనారోగ్యంతో రిపోర్టర్ తాళ్లూరి దర్గయ్య మృతి



**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రిపోర్టర్ తాళ్లూరి దర్గయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. తల్లాడ మండలంలో వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా విధులు నిర్వహించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్, సీపీఎం,సీపీఐ మిత్రపక్షాల సమావేశం

- భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, మిత్రపక్షాలు బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిశోర్ అధ్యక్షతన కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల మధిర నియోజకవర్గ ఇన్చార్జి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం అన్నారు. మతతత్వ బీజేపీ ఆటలు ఇకపై సాగవు అని, ఇండియా కూటమి కే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ..
బీజేపీ లాంటి మతతత్వ పార్టీలు దేశానికి ప్రమాదం అని బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసి వేస్తాం అని బహిరంగంగా చెబుతున్నారని. మళ్ళీ బీజేపీ పార్టీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు అని అన్నారు.మతత్వ బీజేపీ పార్టీని ఓడించడానికి సీపీఎం, సీపీఐ పార్టీలు కాంగ్రెస్ తో కలిసి నడుస్తున్నాయి అని అన్నారు. అహంకారంతో దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న పార్టీను ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచే బీజేపీ పార్టీ ని ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు.బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు, సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి,కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, మండల కార్యదర్శి పూట్ల కొండలరావు, సిపిఎం పట్టణ సెక్రెటరి ఫణీంద్ర కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, దేవి శెట్టి రంగారావు, మొండితోక సుధాకర్, బాణావత్ వెంకటరమణ నాయక్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు బాబు,బోల్లెద్దు రాజేంద్ర,సిపిఎం నాయకులు ఎం సైదులు, పడకండి మురళి,మరియు కాంగ్రెస్ పార్టీ సిపిఎం, సిపిఐ పార్టీల వివిధ హోదాలకు చెందిన నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు

# మధిరలో దుమ్మురేపిన బీఆర్ఎస్ ర్యాలీ

- ఎంపీ నామ గెలుపును కాంక్షిస్తూ..
- జడ్పీ చైర్మన్ కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన









**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణం లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటు న్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు, కరెంటు కష్టాలు తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు అడగడానికి కాంగ్రెస్ వాళ్లు వస్తే మహిళలకు ప్రతి నెల ఇస్తా అన్న 2500/- వందల తో పాటుగా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వాలని నిలదీయండి అని తెలిపారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సహకార సంఘం చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చావా వేణు, కూన నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్ సహ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఖమ్మం , మధిర అభివృద్ధి చేసింది కేసీఆర్: ఖమ్మం బిఆర్యస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు రోడ్డు షో లో మాట్లాడుతూనేను లోకల్ గత 25 సంవత్సరాల నుండి జిల్లా ప్రజల ఇబ్బందులను తీర్చానని,లోకల్ గాని వ్యక్తులు పోటీలో ఉన్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రజల గొంతుకను పార్లమెంటులో వినిపించేది ఒక్క బిఆర్ఎస్ ఎంపీలు మాత్రమే గత 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేసి చూపించింది. కెసిఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ, ఖమ్మం జిల్లా, మధిర అభివృద్ధి చెందింది అన్నారు. కల్లబొల్లి మాటలు నమ్మి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేశామని ప్రజలు బాధపడుతున్నారు.ప్రజలు ఈసారి ఓటును కారు గుర్తుపై వేసి ఎంపీగా భారీ మెజారిటీ తో గెలిపించనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ మనకొద్దు

- ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌కు పట్టం కట్టండి
- సత్తుపల్లి రోడ్ షోలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- సాగునీటి సమస్య రానివం: మంత్రి తుమ్మల





**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈ లోక్ సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రిజర్వేష న్లను మార్చాలనీ బీజేపీ కుట్ర చేస్తోంది అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి సత్తుపల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగిం చారు. దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు వర్గాల వారు ప్రమాదంలో పడిపోతారని, అలాంటి సర్కారు మనకొద్దని అన్నారు. ఈ పదేళ్లలో మన రాష్ట్రానికి కేంద్రం చేసిందేమీ లేదని తెలిపారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. ఇక కర్ర పట్టుకుని కేసీఆర్ జనం లోకి వస్తున్నారనీ, ఆయనను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయని విమర్శిం చారు .అక్రమంగా సంపాదించిన లక్షా యాభై



వేల కోట్లను దాచుకునేందు కేంద్ర ప్రభుత్వం తో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటేసి రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు.

**లంకా సాగర్‌కు గోదావరి జలాలను తీసుకొస్తాం: మంత్రి తుమ్మల**

స్థానిక లంకాసాగర్ కు గోదావరి జలాలను తీసుకొచ్చి, ఇక్కడి రైతుల వ్యవసాయ భూములకు నిరందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రఘురాంరెడ్డిని ఎంపీగా గెలిపించి.. ఢిల్లీకి పంపుదామని, జాతీయ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకుం దామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి.. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం ఎంపీ స్థానానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జి.పి.ఏ 10/10 సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ డీఈవో





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** 2024 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అభినందించారు. మే నాలుగో తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ గౌతం అభినందించారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కూడా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినం దనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాల ను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు.నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 10 జిపిఏ సాధించిన వారు 13,9.8 ఆ పైన జిపిఏ సాధించిన వారు 25 మంది విద్యార్థులు 9.7 ఆ పైన 38, 9.5అపైన 52,9.3 ఆ పైన 68, 9.2 ఆపైన 95, 9 పైన జిపిఏ సాధించిన విద్యార్థులు 114, కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావంగల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు త్రివేణి పాఠశాల సిఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి నాకు మద్దతు ఇవ్వండి

- రాజకీయాలకు అతీతంగా అందరికీ అండగా ఉండి పని చేశా
- ఖమ్మం బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కారు గుర్తుకు ఓటేసి మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కోరారు. శనివారం నాడు ఉదయం ఖమ్మం నగరం లోని పలు డివిజన్ ల్లో మాజీ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి ఆయన పలువురి ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముందుగా 49వ డివిజన్ మామిళ్లగూడెంలో డా.సతీష్ గారితో పాటుగా 33వ డివిజన్ లోని గీతా వెంకన్న, 18వ డివిజన్ లోని శ్రీరాంహిల్స్ నందు నివాసం ఉంటున్న చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు గారు, రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, 41వ డివిజన్ నందు ప్రముఖ న్యాయవాది కళ్లూరు లక్ష్మీనరసింహారావు, 45వ డివిజన్ లోని ప్రముఖ న్యాయవాది పొట్ల మాధవరావు ఇళ్లకు వెళ్లి వారిని కలసి మద్దతు ఇవ్వాలని కోరారు వారి వెంట ఎంఎల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ఉన్నారు.